## పేదల పక్షాన వైయస్ జగన్మోహన్ రెడ్డి..!

- మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి
- రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల మందికి ఇళ్ల స్థలాలు
- రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు
- వెంకటాచలంలో జగనన్న గృహ నిర్మాణ యజ్ఞం ప్రారంభం



4


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

శుక్రవారం 13 అక్టోబర్ 2023 పేజీలు : 6






మొదటిసారి గూడూరు, తిరుపతి జిల్లాలకు ఎమ్మెల్సీ మేరిగ రాక

# ఎమ్మెల్సీ మేరిగకు... జనం జేజేలు

వివరాలు 2 లో







- పూల వర్షంతో నిండిన గూడూరు
- ఎమ్మెల్సీ రాకతో జనంతో కిక్కిరిసి గూడూరు
- ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ కు ప్రజలు బ్రహ్మరథం
- వేల సంఖ్యలో పాల్గొన్న జనం, భారీ ఎత్తున బైక్ ర్యాలీ
- వాయిద్యాలు కర్పూర హారతులతో ఘన స్వాగతం.
- జై జగనన్న జై మురళీధర్ అన్న అంటూ నినాదాలు .
- మేరిగ మురళీధర్ ప్రసంగానికి జనం జేజేలు
- పార్టీ విధేయులను గుర్తించే మహోన్నత వ్యక్తి జగన్మోహన్ రెడ్డి
- కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటా
- శాసనమండలి విప్ మేరిగ మురళీధర్ భరోసా.
- విప్ గా మేరిగ మురళీధర్ కు ఘన స్వాగతం పలికిన పార్టీ నాయకులు
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్



## అన్నీ స్థానాలను కైవసం చేసుకోవాలి

- నియోజకవర్గ సమీక్షల్లో ఎంపి విజయసాయి



నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) : నేతలంతా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఒక్క ఓటు కూడా పక్కకు వెళ్లకుండా పక్కాగా మనకే పడే విధంగా అప్రమత్తంగా ఉంటూ పనిచేయాలని, వచ్చే ఎన్నికల్లో నెల్లూరుజిల్లాలోని మొత్తం ఏడు సీట్లు కైవసం చేసుకోవాలని రాజ్యసభ సభ్యులు, వైసీపి ప్రాంతీయ సమన్వయకర్త విజయసాయి రెడ్డి నేతలకు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం నెల్లూరు రూరల్, కోవూరు నియోజకవర్గాల నేతలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. రూరల్ నియోజకవర్గ సమావేశంలో ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి, మేయర్ స్రవంతి, రూరల్ నేతలు పాల్గొనగా... కోవూరు సమీక్షలో ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పాల్గొన్నారు. రూరల్ నియోజకవర్గంపై సిఎం జగన్ ప్రత్యేక

..మిగతా 4 లో

## చంద్రబాబుతోనే మహిళా సంక్షేమం

- ఎమ్మెల్యే కోటంరెడ్డి వెల్లడి

4



ప్రజాప్రశ్న శుక్రవారం 13 అక్టోబరు 2023



## ఇసుక, సిలికా,తెల్లరాయి, మట్టి మాఫియా పై ఆర్డీవో ఉక్కు పాదం



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గూడూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక, సిలికా,తెల్లరాయి,ఇతర ఖనిజ సంపదను తరలిస్తున్న అక్రమార్కుల పై ఉక్కు పాదం మోపాలని వివిధ శాఖల అధికారులకు సూచించిన గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్.అక్రమ కార్యకలాపాలు అడ్డుకునేందుకు స్వయంగా రంగంలో దిగిన గూడూరు ఆర్డీవో అనుమతులు లేకుండా తరలిస్తున్న భారీ వాహనం పై చర్యలు తీసుకున్నారు.గూడూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల తహాశీల్దార్లు, ఇన్స్పెక్టర్ అఫ్ సర్వేయర్ %d% డిప్యూటీ ఇన్స్పెక్టర్ అఫ్ సర్వేయర్, మరియు ఎలక్షన్ ఉప తహాశీల్దార్లు, డివిజను కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించిన గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.గూడూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో చట్ట బద్దమైన అనుమతులు లేకుండా అక్రమ మార్గంలో తరలిస్తున్న మినరల్స్ మరియు మైన్ లకు సంబంధించిన అన్ని రకాల సహజ సంపదను (గ్రావెల్, ఇసుక మరియు వైట్ స్టోన్ తదితర)అడ్డుకుని అక్రమార్కుల పై ఉక్కు పాదం మోపాలని అధికారులను ఆదేశించారు, ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయలు గండికొట్టి అక్రమంగా మట్టిని తరలిస్తున్న మాఫియా పై గూడూరు ఆర్డిఓ కిరణ్ కుమార్ దృష్టి సారించారు. మట్టి అక్రమ రవాణాపై స్పందించిన ఆర్డీవో మైనింగ్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఇసుక సిలికాన్ మట్టి తెల్లరాయి మాఫియా పై ఉక్కు పాదం మోపాలని ఆయన అధికారులను ఆదేశించారు.అధికారులు పారదర్శకంగా వ్యవహరిస్తే ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయలు ఆదాయం చేకూరే అవకాశాలున్నాయి.ఎవరైనా అక్రమార్కులు అనుమతులు లేకుండా ఇల్లీగల్ కార్యకలాపాలు కొనసాగిస్తే వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ ఆదేశించారు.

## జూదరులు అదుపులోకి

▶▶ రూ.82,800/- నగదు, 4 సెల్ ఫోన్లు,3 బైక్ లు స్వాధీనం



**మనుబోలు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ డిఎస్పి వీరాంజనేయ రెడ్డి సూచనలు తో పొదలకూరు సిఐ సలహా మేరకు గురువారం మనుబోలు మండలం వడ్లపూడి గ్రామ ఫారెస్ట్ ఏరియాలో భారీ స్థాయిలో చట్ట వ్యతిరేకం అయిన డైమండ్ డబ్బా జూదం ఆడుతున్నరన్న సమాచారం మేరకు మనుబోలు ఎస్సై అజయ్ కుమార్ తన సిబ్బంది తో కలిసి ఆ ప్రాంతానికి వెళ్లి జూదం ఆడుతున్న 4 గురిని అదుపులోనికి తీసుకొని, వారి నుండి నగదు- 82,800/-, సెల్ ఫోన్లు-4, బైక్ లు -3 ను స్వాధీనం చేసుకున్నారు, ఈ సందర్భంగా మనుబోలు మండల ప్రజలు ఎవరు కూడా చట్ట వ్యతిరేకమైన జూదాలు జోలికి వెళ్లవద్దని ఎవరైనా నిషేధిత జూదాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియ చేశారు.

# ఎమ్మెల్సీ మేరిగకు జనం జేజేలు

(మొదటిపేజీ తరువాయి)

శాసనమండలి విప్ గా ఎన్నికైన అనంతరం తొలి సారిగా గూడూరు పట్టణానికి వచ్చినా ఆయనకు ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ కు ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు బైక్ ర్యాలీ వేల సంఖ్యలో జనంతో గ్రాండ్ సక్సెస్ అయ్యింది. జనం భారీ ఎత్తున తరలిరావడంతో గూడూరు జనసంద్రంగా మారింది. ఎటుచూసినా సందడే సందడి నెలకొన్నది. గూడూరు హైవే రోడ్డు నుంచి ఆయన ఇంటి వరకు బైకు ర్యాలీ నిర్వహించి పూలమాలలు పూల వర్షంతో వైసీపీ అభిమానులు కార్యకర్తలు నాయకులు మహిళలు మహానేత, శాసనమండలి విప్ , ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ కు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా జై జగనన్న జై మురళీధర్ అన్న అంటూ రోడ్డు పొడవున వేల సంఖ్యలో జనం కిక్కిరిసి పోయారు. సంగం థియేటర్ టవర్ క్లాక్ చేరుకోగానే భారీ పూలమాలలు వేసి మంగళ వాయిద్యాలతో బాణాసంచా పేలుస్తూ పట్టణ వీధులు జనసంద్రమయ్యాయి. ఆయనను చూసేందుకు ఉదయం నుంచే జనం ఆతృతగా ఎదురుచూశారు. గూడూరు నియోజకవర్గంతోపాటు జిల్లా నలుమూలల నుంచి వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు ప్రజలు వేల సంఖ్యలో తరలివచ్చారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు గూడూరు పట్టణంలో వచ్చే అన్ని దారులు పూల వర్షంతో, గులాబీమయమయ్యాయి. ఆయనను చూసేందుకు వచ్చే అభిమానులు మహిళలు నాయకులు కార్యకర్తలు వాహనాలతో రహదారులన్నీ నిండిపోయాయి. మేరిగ మురళీధర్ సభా క మీదికి రాగానే ఒక్కసారిగా 'జై జగనన్న జై మురళీధర్ అన్న అన్న అంటూ ఈలలు, చప్పట్లు, నినాదాలతో ప్రాంగణం హోరెత్తింది.మేరిగ మురళీధర్ ప్రసంగానికి జనం జేజేలు పలికారు. సభలో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ప్రసంగం ఆద్యంతం చలోక్తులు, విపక్షాలపై పంచులు, ప్రశ్నలతో సాగింది. దీంతో సభకు వచ్చిన వారి నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వివరించే సమయంతోపాటు విపక్షాలపై విమర్శలు చేసినప్పుడు చప్పట్లు, ఈలలు మార్మోగాయి. ఇక స్థానిక అంశాలు, నేతల గురించి ప్రస్తావించిన ప్రతిసారి జనం పెద్ద పెట్టున కేరింతలు కొట్టారు. గూడూరు ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) శాసనమండలి విప్ గా భాద్యతలు చేపట్టి మొదటిసారిగా తిరుపతి జిల్లా గూడూరు కి చేరుకున్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ కి జనం భారీ ఎత్తున తరలిరావడంతో గూడూరు జనసంద్రంగా మారింది. ఎటుచూసినా సందడే సందడి నెలకొన్నది. గూడూరు హైవే రోడ్డు నుంచి ఆయన ఇంటి వరకు బైకు ర్యాలీ నిర్వహించి పూలమాలలు పూల వర్షంతో వైసీపీ అభిమానులు కార్యకర్తలు నాయకులు మహిళలు మహానేత, శాసనమండలి విప్ , ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ కు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా జై జగనన్న జై మురళీధర్ అన్న అంటూ రోడ్డు పొడవున వేల సంఖ్యలో జనం కిక్కిరిసి పోయారు. సంగం థియేటర్ టవర్ క్లాక్ చేరుకోగానే భారీ పూలమాలలు వేసి మంగళ వాయిద్యాలతో బాణాసంచా పేలుస్తూ పట్టణ వీధులు జనసంద్రమయ్యాయి. ఆయనను చూసేందుకు ఉదయం నుంచే జనం ఆతృతగా ఎదురుచూశారు. కార్యకర్తలు ,నాయకులు ఘన స్వాగతం పలికారు.జాతీయ రహదారి నుండి మేరిగ నివాసానికి వైసీపీ శ్రేణులు కారు, బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా టవర్ క్లాక్ సెంటర్ కు చేరుకున్న ఎమ్మెల్సీ మేరుగ మురళి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఎమ్మెల్సీ రాక సందర్భంగా అభిమానులు భారీ ఎత్తున టపాకాయలు కాల్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎమ్మెల్సీ మేరుగ మాట్లాడుతూ ముఖ్యమంత్రి తనపై



ఉన్న నమ్మకంతో శాసనమండలి విప్ గా అవకాశం కల్పించారని. జగన్మోహన్ రెడ్డికి ఎప్పుడు రుణపడి ఉంటానని వెల్లడించారు.పదవులు ఉన్నా లేకపోయినా పార్టీని నమ్ముకుని ఉంటే అవకాశాలు తానంతట అవే వస్తాయని అందుకు తానే ఉదాహరణ అని తెలిపారు. కార్యకర్తలకు ,నాయకులకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు.తనను నమ్ముకున్న వారికి న్యాయం చేస్తానని తెలిపారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని పార్టీని నమ్ముకుని అంకితభావంతో పనిచేసిన వారికి తగిన గుర్తింపు గౌరవం కలిగించే మహోన్నత వ్యక్తి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని శాసనమండలి విప్ ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్ తెలిపారు . శాసనమండలి విప్ గా ఎన్నికైన అనంతరం తొలి సారిగా గూడూరు పట్టణానికి వచ్చిన మేరీగ మురళీధరకు వైసిపి శ్రేణులు ఘన స్వాగతం పలికి గూడూరు పట్టణంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని మహనీయుల విగ్రహాలకు మురళీధర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . గూడూరు పట్టణంలో పలుమార్గాల మీదుగా వైసిపి నాయకులు ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక సంయుక్త నగర్ లో తన స్వగృహంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు ఆత్మీయ సమావేశానికి నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన వైసీపీ నాయకులు శాసనమండలి విప్ ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్ ను ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ తాను వైసిపి పార్టీలో చేరిన నాటి నుండి అంకితభావంతో పార్టీ కోసం పని చేసుకుంటూ ముందుకు వెళ్లానని పేర్కొన్నారు . వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ కోసం పనిచేస్తున్న వారిని గుర్తించి వారికి అవకాశాలు గౌరవం కల్పించాలని ఆ క్రమంలో తనకు ఎమ్మెల్సీ పదవితో పాటు శాసనమండలి విప్ గా నియమించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు . ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ అధ్యక్షులు బోమిడి శ్రీనివాసులు,గూడూరు నియోజక వర్గ వైసిపినాయకులు ఎద్దల నరేంద్ర రెడ్డి, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి నాశిన నాగులు, తాళ్లూరు శ్రీనివాసులు,గిరి,,అన్నం మురళి, నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి,,కోడూరు మీరారెడ్డి,కల్పలత,,చిల్లకూరు, చిట్టమూరు పార్టీ కన్వీనర్లు సంపత్ రెడ్డి, మధు సూదన్ రెడ్డి , శ్రీనివాసులు రెడ్డి, నంబర్ 24 పి ఏ సి ఎస్ చైర్మన్ అట్ల శ్రీనివాసులు రెడ్డి, వాకాడు పి ఏ సీ ఎస్ చైర్మన్ భక్తవత్సల రెడ్డి,గూడూరు ఎంపిపి బూదూరు గురవయ్య, కొండూరు సునీల్ కుమార్ రెడ్డి, బాబురెడ్డి, రాజారెడ్డి,చంద్ర నీల్,గోపి యాదవ్, కాంద్ర నారాయణ రెడ్డి, శశి, ప్రశాంత్,ఏ ఎంసి చైర్ పర్సన్ యమునమ్మ,వైస్ చైర్మన్ కొట్టు గోవర్ధన్, కొట్టు అశోక్,మార్క్ , ఈదూరు ప్రసాద్,నియోజకవర్గం వర్గంలోని వివిధ మండల్లోని , భారీ సంఖ్యలో పాల్గొన్నారు .

# చదువుతూనే మంచి భవిష్యత్తు.

▶▶ గూడూరు ఆర్డిఓ కిరణ్ కుమార్

▶▶ చదువుకుంటే ఏ స్థాయి కన్నా వెళ్లగలం నేను ఈరోజు ఇలా ఉన్నానంటే చదువే కారణం

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రెండోపట్టణ పరిధిలోని తిలక్ నగర్ ప్రాంతంలో ఏర్పాటై ఉన్న ఐ.టి.ఐ కళాశాలలో కాన్వోకేషన్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ఆర్డీవో కిరణ్ కుమార్ తదితరులు హాజరయ్యారు. డీ.ఎల్.టి.సి, ఐ.టి.ఐలో నేషనల్ ఒకేషనల్ లో ఉత్తీర్ణత సాధించి కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఆర్డీవో, తదితరుల చేతులమీదుగా సర్టిఫికేట్లను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆర్డీవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుంటే ఏ స్థాయికైనా వెళ్ళొచ్చన్నారు. చదువుతో జ్ఞానం వస్తుందని,అంతేకాకుండా మనం జీవితంలోకి పైకి




రావాలనే తపన నేర్పుతుందన్నారు.మంచి మార్కులతో ముందుకెళ్ళితే మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన విద్యార్థులకు సూచించారు.ఇంకా మరికొందరు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అతిథులు కె.వి.ఎస్ ప్రసాద్ రావు,పళని మురుగన్,కళాశాల ప్రిన్సిపాల్,తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
శుక్రవారం 13 అక్టోబరు 2023




# సీఎం పాలనను ప్రజలు ఛీదరించుకుంటున్నారు

- జగన్ చీఫ్ మినిస్టర్ కాదు. చీప్ మినిస్టర్
- జనసేన జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్‌రెడ్డి

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రాష్ట్రంలోని ప్రజలు, మహిళలు ముఖ్యమంత్రి జగన్‌మోహదన్‌రెడ్డని ఛీదరించుకుంటున్నారని, జగన్ చీఫ్ మినిస్టర్ కాదు.చీప్ మినిస్టర్ అని జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి విమర్శించారు. గురువారం నగరంలోని జనసేన జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ ఏ సమావేశాన్ని అయినా రాజకీయ సమావేశంగా చేసి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. చేతగాని వ్యక్తి సీఎం అయితే రాష్ట్రం ఏ విధంగా అధోగతిపాలు అవుతుందో ప్రజలందరూ చూస్తున్నారన్నారు. సమాజంలో మార్పు రావాలని ఎంతోమంది చూస్తున్నారన్నారు. సీఎం పదవిలో ఉండి దిగజారుడు మాటలు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. 2019 ఎన్నికలకు ముందు సీఎం జగన్ .. మద్యపానంను నిషేధిస్తామని చెప్పారని, కరెంటు బిల్లులు తగ్గిస్తామని, రోడ్లు బాగు చేస్తామని ప్రజలను నమ్మించి ఒక్క హామీని కూడా నెరవేర్చలేదన్నారు. రాబోయే రోజుల్లో జగన్‌కు బుద్ది చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.  అనంతరం పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో , సిద్ధాంతాలు నచ్చి 47వ డివిజన్ నుంచి శ్రీమంతుల కిషోర్ ఆధ్వర్యంలో వారి మిత్రబృందం పార్టీలో చేరారు. మనుక్రాంత్‌రెడ్డి, సుజయ్‌బాబులు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. త్వరలోనే ఆ డివిజన్‌లో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

### పవన్ కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి జగన్‌కు లేదు
### – జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు

పవన్ కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి సీఎం జగన్‌కు లేదని జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామర్లకోటలో సీఎం జగన్ పవన్ కళ్యాణ్ గురించి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని వైఫల్యాలపై పవన్ కళ్యాణ్ మాట్లాడితే .. దానికి సమాధానం చెప్పకుండా ఇంట్లో ఉన్న మహిళల గురించి కించపరిచి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎంకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. సీఎం జగన్ టిడ్కో ఇళ్లు పూర్తి చేసిన పాపాన పోలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో నెల్లూరు నగరాన్ని జనసేన పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. 47వ డివిజన్ నుంచి కిషోర్ జనసేన తీర్థం పుచ్చుకోవడం అభినందనీయమన్నారు. ఈ డివిజన్ అధ్యక్షుడిగా కిషోర్‌ను నియమిస్తున్నామని, త్వరలోనే ఆ డివిజన్‌లో కమిటీని ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరీం, బిల్లా ఉదయ్, జీవన్, శ్రీకాంత్, శ్రీనివాస్ ముదిరాజ్ , వినయ్ , జీవన్ , సాయి , మని , లోకేష్ , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# విజయసాయిరెడ్డితో ఎంపి ఆదాల భేటీ



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** జిల్లా వైస్సార్సీపీ సమీక్షా సమావేశంలో పాల్గొనేందుకు నెల్లూరు జిల్లా పర్యటనకు విచ్చేసిన జాతీయ వైస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వీ. విజయసాయిరెడ్డి తో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి  రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి గారికి బొకే అందించి దుశాలువా కప్పి సత్కరించి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మేయర్ పొట్లూరి స్రవంతి , విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, స్వర్ణ వెంకయ్య, నరసింహారావు తదితరులు ఉన్నారు.

# అనాధలకు ఆత్మబంధువులు మెగా బ్రదర్స్ సేవా సమితి ప్రతినిధులు



**గూడూరు ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) :** కాలం బాగా మారిపోయింది.. మనషుల మధ్య సంబంధాలు అంతంత మాత్రమే అన్న రోజులు వచ్చేసాయి.. అనేలా డబ్బుకు లోకం దాసోహం.. అని నాడే ఎంతోమంది ప్రముఖులు చెప్పారు. మానవ సంబంధాలు మనీ సంబంధాలుగా మారాయి.. ఎంత సంపాదించినా ఆఖరికి ఆరు అడుగులే నీ ఆస్తి అని కరోనా నేర్పిన పాఠం మర్చిపోయారు. మళ్ళీ యధావిధిగా ధనం మూలం ఇదం జగత్ అనేలా ప్రవర్తించడంలో మునిగి తేలుతున్నారు. పేదోళ్లు చనిపోతేనే బంధువులు పాడే మోయడానికి ముందుకు రాని ఈరోజుల్లో అనాధల పరిస్థితి చెప్పనవసరం లేదు.దిక్కులేని వాళ్లకి దేవుడే దిక్కు అనేలా.అన్నీ వారై ఆత్మబంధువులుగా మారి.పాడె మోసే 'ఆ నలుగురు'గా మారారు.గూడూరుకు చెందిన మెగా బ్రదర్స్ సేవా సమితి ప్రతినిధులు.సినీ హీరో మెగాస్టార్ చిరంజీవి, పవన్ కళ్యాణ్ ఆయన సోదరుల స్ఫూర్తితో గూడూరు పట్టణానికి చెందిన తీగల చంద్రశేఖర్, సతీష్, మోహన్, ప్రసాద్ లు పలువురు కలిసి 2006 లో మెగా బ్రదర్స్ సేవా సమితి స్థాపించి సంస్థ ద్వారా వేలాది సేవా కార్యక్రమాలు చేపట్టారు. అన్నదానం, రక్తదానం, అభాగ్యులకు అండగా, యాచాకులకు దుప్పట్లు పంపిణీ, మొక్కలు నాటడం, పేదల కోసం వైద్యశిబిరాలు, పేద విద్యార్థులకు ఆర్థికసాయం ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.. ప్రజల మన్ననలు పొందారు.. కరోనా రక్కసి ఒక్కసారిగా నరమేధం సృష్టించడంతో మనిషికి మనిషే శత్రువులా తయారయ్యిన పరిస్థితులు.. కరోనా మృతులకు చివరి చూపులు కూడా కరువైన నేపథ్యంలో కరోనా మృతులకు దహన సంస్కారాలు చేయాలని మెగా బ్రదర్స్ సేవా సమితి ప్రతినిధులు సంకల్పించుకున్నారు.. స్వీయ నియంత్రణ, స్వీయ రక్షణ పద్ధతులతో కరోనా మహమ్మారి దేశం దాటి దాదాపుగా వెళ్ళిపోయింది. డబ్బు ఆస్తులు శాశ్వతం కాదు పాడె మోయడానికి నలుగురు సంపాదించుకోవాలన్న ఇంగితాన్ని స్వార్ధపూరిత సమాజంలో మనిషి మర్చిపోయాడు. అనాధలను పట్టించుకునే వాడు లేకపోవడంతో నేటికీ మెగా బ్రదర్స్ సేవా సమితి ప్రతినిధులు అనాధలకు నేటికీ వారి వారి సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు చేస్తూ ఆత్మబంధువులుగా మారారు.ఈ క్రమంలో గూడూరు పట్టణంలోని ఓం శ్రీ సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో లక్ష్మమ్మ అనే వృద్ధురాలు కొంతకాలంగా ఆశ్రయం పొందుతూ తీవ్ర అస్వస్థతకు గురై గురువారం మృతి చెందింది. అనాధ కావడంతో అంత్యక్రియలు చేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు.ఈ విషయం తెలుసుకున్న మెగా బ్రదర్స్ సేవా సమితి ప్రతినిధులు ముందుకొచ్చి వారి సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం ప్రదర్శించారు మెగా బ్రదర్స్ సేవా సమితి ప్రతినిధులు, జనసైనికులు.ఈ మేరకు మెగాబ్రదర్స్ సేవా సమితి నిర్వాహకులు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ వివరాలు వెల్లడిస్తూ.గూడూరు పట్టణంలోని ఓం శ్రీ సాయిరాం చారిటీ వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధురాలు లక్ష్మమ్మ మరణంతో ఆమె అంత్యక్రియలను మెగా బ్రదర్స్ సేవాసమితి సభ్యులు, జనసైనికుల ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని సాధుపేట సెంటర్లో ఉన్న స్మశాన వాటికలో లక్ష్మమ్మ అంత్యక్రియలను నిర్వహించడం జరిగిందని అన్నారు. లక్ష్మమ్మ వృద్ధాప్యం కారణంగా మృతి చెందిందని వృద్ధాశ్రమం నిర్వాహకులు తమ సమాచారం ఇవ్వడంతో ఆమెకు అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో కూడా ఆశ్రమం లో మృతి చెందిన ఇద్దరు అనాధలకు కూడా అంత్యక్రియలు చేశామని చంద్రశేఖర్ గుర్తుచేసారు.ఓం శ్రీ సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమ నిర్వాహకురాలు కళ్యాణి మాట్లాడుతూ.మెగా బ్రదర్స్ సేవా సమితి ప్రతినిధులు, అనాధల పాలిట ఆత్మబంధువుల్లా వ్యవహారిస్తూ అందిస్తున్న సేవలను కొనియాడారు.తమ ఆశ్రమం నుండి ఎప్పుడూ సమాచారం ఇచ్చినా అందుబాటులో లేకున్నా, తమ పనులు మానుకుని తక్షణమే ప్రత్యక్షమై దహన, ఖనన కార్యక్రమాలు చేసే మెగా బ్రదర్స్ ప్రతినిధులకు గొప్ప మనసుకు ప్రత్యేకంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తీగల చంద్రశేఖర్,ఓంకార్, విజయ్, అవినాష్,అశోక్ పాల్గొన్నారు.





# చిల్లకూరులో జోరుగా కల్తీ డీజిల్ వ్యాపారం

- బయో డీజిల్ పేరుతో అక్రమ కల్తి వ్యాపారం
- కల్తీ మాఫియాతో అధికారులు మిలాఖత్
- మత్తులో అధికారులు జోగుతున్నట్లు విమర్శలు



**చిల్లకూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా చిల్లకూరు మండలంలో బయో డీజిల్ పేరుతో కల్తీ డీజిల్ వ్యాపారం జోరుగా సాగుతోంది. కోట క్రాస్ రోడ్డు ప్రాంతంలో జాతీయ రహదారి సమీపంలో ఈ దందా యదేచ్చగా సాగుతోంది.. పగలు మామూలు గోడౌన్ లా కనిపించే ఇక్కడ రాత్రిళ్ళు గుట్టు చప్పుడు కాకుండా బయో డీజిల్ పేరుతో కల్తీ డీజిల్ ను వాహనాలకు విక్రయిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. సాధారణ డీజిల్ రేటుతో పోలిస్తే ధర తక్కువగా ఉండడంతో పలువురు వాహనదారులు ఎగబడుతున్నారు. ఇదే అదునుగా కల్తీ డీజిల్ ను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనీ ఆరోపణలు వుంటున్నాయి. కల్తీ డీజిల్ ప్రభావంతో వాహనాలు దెబ్బతింటుండగా ఆ వాహనాల నుండి వచ్చే కాలుష్యం కారణంగా ప్రజల ఆరోగ్యం కూడా పాడవుతోందనీ పలువురు అంటున్నారు. చిల్లకూరు మండలంలో కోట్ల రూపాయల కల్తీ బయో డీజిల్ వ్యాపారం జరుగుతున్నా అధికారులు అరికట్టడంలో పూర్తిగా విఫలమయ్యారనీ, కల్తీ డీజిల్ మాఫియాతో స్థానిక అధికారులు కొందరు చేతులు కలపడంతోనే యదేచ్చగా వీరి వ్యాపారం జరుగుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత శాఖ అధికారులకు నెల మామూళ్లు ముట్టజెబుతుండటంతోనే ఈ వ్యవహారం సజావుగా సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.  గూడూరు జాతీయ రహదారి మీదుగా చెన్నై వైపు వెళ్లే వాహనదారులకు చాలా వరకు ఇక్కడ బయోడీజల్ దొరుకుతుందన్న సమాచారం ఉండటంతో వాహనాలను పక్కన పెట్టి మరీ బయోడీజల్ కొనుగోలు చేస్తున్నారు..అక్రమ మార్గంలో సొమ్ము చేసుకోవడానికి అలవాటు పడ్డ కొందరు వ్యాపారులు తమకు అన్ని అనుమతులు ఉన్నాయంటూ బుకాయిస్తుండడం విశేషం.. మరి దీనిపై అధికారులు స్పందించి ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

ప్రజాప్రశ్న శుక్రవారం 13 అక్టోబరు 2023

# పేదల పక్షాన వైయస్ జగన్మోహన్ రెడ్డి..!

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ఇల్లు లేని నిరుపేదలకు కోట్ల రూపాయలు విలువ చేసే భూములను కొనుగోలు చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలను అందిస్తున్నారని పరాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. వెంకటచలంలోని “వైఎస్ఆర్ జగనన్న లే అవుట్” లో నూతనంగా నిర్మించిన గృహాలను రాజ్యసభ సభ్యులు, జిల్లా వైకాపా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, ఎంపి గురుమూర్తి, ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ చక్రవర్తి, పర్వత రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, తూమాటి మాధవరావు, ఎమ్మెల్యేలు ఎం మహీధర రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ తదితరులతో కలిసి నూతనంగా నిర్మించిన ఇళ్లను మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలను అందించామన్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా నెల్లూరు జిల్లాలో పెద్ద ఎత్తున పేద ప్రజలకు ఇళ్ల స్థలాలతో పాటు గృహ నిర్మాణాలను కూడా పూర్తి చేశామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 31 లక్షల మందికి ఇళ్ల స్థలాలు అందించిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 21 లక్షల 70 వేల గృహాల నిర్మాణాలు జరుగుతున్నాయని, వాటిలో 7 లక్షల 40 వేల గృహాలు పూర్తయ్యాయని, నెల్లూరు జిల్లాలో 14 వేల గృహాలు పూర్తి చేసుకుని ప్రారంభిస్తున్నామని వివరించారు. గృహాలు నిర్మించడమే కాదు వాటికి సంబంధించిన పూర్తి హక్కులను కూడా కుటుంబ సభ్యుల పేరుమీద ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నామని, దీనివల్ల వారు రుణాలు తెచ్చుకునేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. పేద ప్రజలకు ఇళ్ల స్థలాలతో పాటు గృహ నిర్మాణాలు పూర్తిచేసి అందిస్తుంటే, ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు గృహ నిర్మాణాలను అడ్డుకొని సుప్రీంకోర్టులో కేసులు వేసిన “నీచ చరిత్ర చంద్రబాబు నాయుడుకి” దక్కుతుందని ధ్వజమెత్తారు. వెంకటాచలంలో వేలాదిమంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే, ఇది దేవాలయ భూమి అంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు పేదలకు భూములు ఇవ్వకుండా రకరకాల కుయుక్తులకు పాల్పడ్డారని విమర్శించారు. అనికేపల్లిలో కూడా ఇదేవిధంగా చేశారని...ఎక్కడ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి మంచి పేరు వస్తుందన్న భయంతో టిడిపి నేతలు పేదలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేకపోయారని, కానీ మన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇళ్ళస్థలాలను అందిస్తున్నారని వివరించారు . రాష్ట్రంలో “పేదలు – పెత్తందారుల” మధ్య యుద్ధం జరుగుతుందని, “పేదవాళ్ల పక్షాన” ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నిలబడ్డారని, “పెత్తందారుల” తరపున చంద్రబాబు నిలబడ్డారని ఆయన పేర్కొన్నారు. భారత దేశంలో ఎక్కడా లేని విధంగా జనవరి నుంచి పింఛన్ 3000 రూపాయలు అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని పేర్కొన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి టీవీలలో ప్రచారం చేసుకున్న చంద్రబాబు నాయుడు అధికారంలోకి వొచ్చాక మూడు నామాలు పెట్టి పారిపోయాడని ఎద్దేవా చేశారు. పేదల గురించి, మహిళల అభివృద్ధి గురించి ఏ రోజు కూడా చంద్రబాబు ఆలోచించిన పాపాన పోలేదని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి “మాట ఇస్తే మడమ తిప్పరని” ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు మాటలు “నీటి మీద రాతలు” లాంటివని, ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి మాటలు “రాతి మీద చెక్కిన శిలా శాసనాల” లాంటివని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని ఓడించాలన్న కుట్రతో ప్రతిపక్షాలు ఒక్కటిగా కుమ్మక్కై వస్తున్నాయని, తాను గెలవకపోయినా చంద్రబాబును గెలిపించాలన్న తాపత్రయంతో పవన్ కళ్యాణ్ తహతహలాడుతున్నారని విమర్శించారు. 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలిచి భారీ మెజారిటీతో గెలిపించాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అన్నీ స్థానాలను కైవసం చేసుకోవాలి

**మొదటిపేజీ తరువాయి :** దృష్టి సారించారని నేతలకు చెప్పుకొచ్చారు విజయసాయి రెడ్డి. రూరల్ నియోజకవర్గంలో ఖచ్చితంగా వైసీపి విజయం సాధించాలని దానికి ఏం కావాలన్నా ఇచ్చేందుకు సిఎం సిద్దంగా ఉన్నారన్నారు. పార్టీని బలోపేతం చేయాలన్నారు. కోవూరు నియోజకవర్గ నేతలతో కూడా మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. గెలుపే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. పార్టీ సూచించే ప్రతీ కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం చేయాలని, సిఎం జగన్



ఎప్పటికప్పుడు మార్గనిర్దేశం చేస్తారని విజయసాయి రెడ్డి తెలిపారు. జిల్లాలోని అన్నీ నియోజకవర్గాలపై విజయసాయి రెడ్డి సమీక్షలు నిర్వహించనున్నారు.

# చంద్రగిరి నియోజకవర్గం లో మాటల్లోనే అభివృద్ధి

▸▸ అబివృద్ధి కి నోచుకోని ఎన్నో గ్రామాలు

**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఉండటానికి ఇళ్ళు లేక పూరి గుడిసెల్లో అవస్థలుపడుతున్న పలు కుటుంబాలు.పులివర్తి నానికి ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యే గా గెలిపిస్తే స్థానిక సమస్యలకే మొదటి ప్రాధాన్యత ఇస్తామన్న పులివర్తి సుధారెడ్డి. యర్రావారిపాలెం మండలం చెరుకువారిపల్లె పంచాయతీ లో మీ ఇంటికి మీ పులివర్తినాని కార్యక్రమం లో భాగంగా యర్రవారిపాలెం క్రాస్, మంగళపల్లి, రాయపాటివారిపల్లె, కుమ్మరపల్లెలో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, భరోసా కల్పిస్తూ టిడిపి అధికారం లోకి వస్తే లబ్ధిపొందే పథకాల గురించి వివరుస్తూ ముందుకు సాగుతున్న పులివర్తి సుధారెడ్డి.తుడానిధుల తో కోట్లల్లో అభివృద్ధి పనులు చేశామని గొప్ప లు చెప్పుకుంటున్నారు. కానీ వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నయి .కొన్ని కుటంబాలు ఉండటానికి గూడు లేక పూరిగుడిసెల్లో వుంటున్నారు.మరి



లక్షలుల్లో జగనన్న గృహాలు మంజూరు చేసినట్లు చెప్తుంటే మరి ఈ పరిస్థితి ఏంటని సుధారెడ్డి ప్రశ్నించారు.గ్రామల్లో పర్యటిస్తున్నపుడు ప్రజలు స్వాగతం పలుకుతూ ఆశీర్వదిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబుతోనే మహిళా సంక్షేమం :

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చంద్రబాబుతోనే మహిళా సంక్షేమం సాధ్యమని, ప్రతీ మహిళా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. చంద్రబాబుకు మద్దతుగా గురువారం రాత్రి ఆయన నెల్లూరు 38వ డివిజన్ లోని శోధన్ నగర్ లో సంఘీభావ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితర ముఖ్య నేతలు కూడా సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ కక్ష సాధింపు కోసమే చంద్రబాబును అరెస్టు చేశారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని ప్రభుత్వాన్ని స్థాపించుకుంటే ప్రధానంగా మహిళలకు అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలు చంద్రబాబు అమలు చేయనున్నారని వెల్లడించారు. ప్రతీ మహిళకు నెలకు 15వందలు, తల్లికి వందనం పేరుతో చదువుకునే ప్రతీ బిడ్డకూ ఏడాదికి 15వేలు, ఏడాదికి ఉచితంగా నాలుగు గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాలు అమలవుతాయని తెలియజేశారు. చంద్రబాబుకు మద్దతుగా అధికార పార్టీ వైసీపిని వదిలి టిడిపిలోకి వచ్చిన తనను ప్రజలు ఆదరిస్తున్నారని, ఇదే క్రమంలో వచ్చే ఎన్నికల్లో కూడా తనను ఆశీర్వదించి విజ్ఞప్తి చేశారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి సన్నిధిలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి



**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థమై ఆలయానికి మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవేంద్ర ఫడ్నవీస్, వీరికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మరియు దేవస్థానం ఈవో కేవీ సాగర్ బాబు దక్షిణ గాలిగోపురం వద్ద స్వాగతం పలికారులి. అనంతరం ప్రత్యేక రాహుకేతు పూజలు నిర్వహించారు స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు.అనంతరం శ్రీ మేధా గురుదక్షిణామూర్తి సన్నిధానం వద్ద శేష వస్త్రంతో సత్కరించి వేదపండితులచే ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని,తీర్థప్రసాదాలను అందచేశారు .ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి గారి కుమారుడు ఆకాష్ రెడ్డి, దేవస్థానం పాలక మండలి సభ్యులు రమాప్రభ ప్రత్యేక ఆహ్వాన సభ్యులు చింతామణి పాండు, జూలకంటి సుబ్బారావు, దేవస్థానం అధికారులు ఏఈఓ ధనపాల్, సతీష్ మాలిక్, సూపర్డెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ నాయుడు, వేద పండితులు బాలు శర్మ, రాకేష్ శర్మ, పట్టణ ప్రముఖులు కొండూరు నంద, వెంకటసుబ్బయ్య, గిరి ప్రసాద్ గౌడ్, తేజ, సుధీర్ మరియు దేవస్థాన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల పెంపుపై మరో బషీర్బాగ్ ఉద్యమం

▸▸ వామపక్ష పార్టీలు

**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** పెంచిన విద్యుత్ చార్జీలపై వైసీపీ సర్కార్ వెనక్కు తగ్గకుంటే మరో బషీర్బాగ్ ఉద్యమం తప్పదని వామపక్ష పార్టీల నాయకులు హెచ్చరించారు. పెంచిన విద్యుత్తు చార్జీలకు నిరసనగా స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్లో గురువారం వామపక్ష పార్టీ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ బాధ్యుడు గంధం మణి, సిపిఐ జిల్లా కార్యదర్శి రామిశెట్టి వెంకయ్య సంయుక్తంగా మాట్లాడుతూ జగన్ అధికారం చేపట్టాక సామాన్యులపై ధరాభారం అధికమైందన్నారు. ముఖ్యంగా కరెంటు చార్జీలు పెంచుకుంటూ పోతూ పేదల నడ్డి విరుస్తున్నాడంటూ మండిపడ్డారు. గడిచిన ఈ నాలుగేళ్లలో 40 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత జగన్ కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. జగన్ సర్కార్ ట్రూ అప్ చార్జీలు, అదనపు చార్జీల పేరిట ఓ పూటకోసారి విద్యుత్ ఛార్జీలు పెంచి బిల్లు పట్టుకుంటే షాక్ కొట్టేలా చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రానికి తలొగ్గి జగన్ ఇలాంటి ప్రజావ్యతిరేక విధానాలకు ఆజ్యం పోస్తున్నాడంటూ ధ్వజమెత్తారు. పెరిగిన విద్యుత్ చార్జీలను నిరసిస్తూ శుక్రవారం కరపత్రాల పంపిణీ, ఆదివారం స్థానిక పెండ్లి మండపం వద్ద ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు మించల శివకుమార్, సిపిఎం నాయకులు పెనగడం గురవయ్య, కుమార్, రాజా, పార్వార్డ్ బ్లాక్ పార్టీ నాయకులు తాలేటి రామచంద్ర పాల్గొన్నారు.

